ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

మన ఊరు - మన కోచింగ్ సెంటర్‌తో ఎంతో ప్రయోజనం

మంత్రి శ్రీధర్ బాబుకి అభ్యర్థిని శ్రీ వైష్ణవి కృతజ్ఞతలు

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం లోని విలోచవరం గ్రామానికి చెందిన అభ్యర్థిని శ్రీ వైష్ణవి మాట్లాడుతూ ఈ ఎస్సై కావడం నా కల, నా కల కి శ్రీధర్ బాబు నాకు ఎంతో సహాయం చేస్తున్నారు. ఇది నేను వినియోగించుకొని ఎస్సై జాబు చేయాలని అని నా కలని విజయవంతం చేసుకుంటున్నా, ఈ సమయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని లోనే మన ఊరు -- మన కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం తనలాంటి మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. విద్యార్థుల సమస్యలపై నిర్వాహకులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ సహకరిస్తున్నారని, ఈ అవకాశం కల్పించిన శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సంపుటి : 16 సంచిక : 117 గురువారం 19-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

భక్తి భావానికే దేవాదాయశాఖ మొదటి ప్రాధాన్యత..

5వ జోన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణప్రసాద్..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో కార్తీకమాసం తొమ్మిదవ రోజు ఉదయం ప్రాతక్కాల నిత్యా నికా కార్యక్రమాలు నిర్వర్తించి కార్తీక రుద్రాభిషేకం నిర్వర్తించి అనంతరం సామూహిక రుద్రా భిషేకాలు నిర్వర్తించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగినది. బుధవారం పూజా కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఫిఫ్ జోన్ ఉప కమిషనర్ 19 జిల్లాలకు అధికారి అయిన డి. కృష్ణ ప్రసాద్ దేవాలయాన్ని సందర్శిం చిన సందర్భంలో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఉత్తిష్ట గణపతి దర్శనం కల్పించి రుద్రేశ్వరునికి రుద్రా భిషేకం నిర్వర్తింపజేసి ఆలయ నాట్యమండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రాలు అందించి, వేద ఆశీర్వచనం నిర్వహించడం జరిగినది అనంతరం ఆలయ బుకింగ్ పరిశీలించి దేవాలయ ప్రాంగణ మంతా కలియదిరిగి ఉసిరిక వృక్షం దగ్గర కార్తీకదీపం వెలిగిం చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఈ నెల 23 ,24 తేదీలలో రెండవ సోమవారం మరియు కార్తీక పౌర్ణమి వస్తున్నందున 5 జోన్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంత రావు, ఆదేశాను సారంగా 19 జిల్లాల్లో ఉన్నటువంటి శివ విష్ణు దేవాలయాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా మహిళ లకు దీపారాధన కొరకు ఉ చితంగా ప్రమిదలు వత్తులు నువ్వుల నూనె అందజేయా లని దీపాలు వెలిగించుకున్న తర్వాత మహిళలకు కనుము లు వాయినదానములు అంద జేయాలని సహస్ర దీపోత్సవ ములు లక్షద్వీపోత్సవములు ఘనంగా నిర్వహించాలని క్యూలైన్స్ ఏర్పాటు చేసుకో వాలని ఎండలు తీవ్రంగా ఉన్నందున చల్లటి మంచినీరు సౌకర్యం ఉచిత ప్రసాద పంపిణీ నిర్వర్తించాలని సంబంధిత దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు తగు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. సిబ్బంది భక్తుల పట్ల మర్యాద గా ప్రవర్తిస్తూ అశ్రద్ధగా వ్యవహ రించకూడదని విధులలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై వేటు పడుతుందని ఆయన హెచ్చరించారు.అర్చకులు,సిబ్బంది సమన్వయంతో ఆలయ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. మహిళ ల పట్ల మర్యాదగా ప్రవర్తించా లని అలా ప్రవర్తించని వారిపై గతంలో వేటుపడిందని ఆయన గుర్తు చేశారు కమిషనర్ విధి నిర్వహణలో ఎవరు కూడా అతిగా ప్రవర్తించకూడదని రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల కార్య నిర్వహణ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట దేవాదాయ శాఖ రెవెన్యూ అధికారిని సునీత, సర్వేయర్ అనిల్ ఉన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్ వారికి స్వాగతం పలికారు. వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, వేద పండితులు మణికంఠ శర్మ,శ్రవణ్, ప్రసాద్ కాశీనాధాచార్యులు, నిర్వహిం చారు.






అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే..

కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అర్హతే ప్రామాణికంగా, కులం, మతం, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాల నలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ పరిధి లో కొత్తగా అర్హత పొందిన 2,698 మంది లబ్ధిదారులకు చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాలను ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరం గల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, ఏనుమా ముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఐఏఎస్, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ వెంకన్న నాయక్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దివం గత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అధికారయంత్రాంగమే నేరుగా వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్లు మంజూరు చేసే విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.

కానీ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో డివిజన్‌కు కేవలం పది పెన్షన్లు చొప్పున ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. పరిమిత సంఖ్యలో పెన్షన్లు ఇచ్చి ప్రజల అవసరాలను పట్టించుకోలే దని, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్ల విషయంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి ఒకే రోజు 2,698 మందికి పెన్షన్ల మంజూ రు పత్రాలు అందించడం ప్రజాపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని భరిస్తూనే సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నా మని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకు రావడమే లక్ష్యంగా రూపొందిం చబడ్డాయని ఎమ్మెల్యే వివరిం చారు. సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఇతర సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తున్నా మని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో ఇప్పటికే 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన మిగతా లబ్ధిదారులకు కూడా దశలవారీగా ఇళు అందిస్తామని హామీ ఇచ్చారు ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒకేసారి మంజూ రు చేయడం సాధ్యం కాదని, అర్హత ఆధారంగా విడతల వారీగా అందిస్తామని స్పష్టం చేశారు.ఇళ్ల స్థలం ఉన్న అర్హుల కు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిం చే విధానాన్ని కూడా వివరించా రు. పేదల గృహ అవసరాలను తీర్చేందుకు కొత్తగా టవర్స్ నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు.పెన్షన్ల మంజూరులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లేదా ఇతర పార్టీలకు చెందిన వారనే తేడా లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

లబ్ధిదారుల నుంచి పెన్షన్లు లేదా ఇతర సంక్షేమ పథకాల మంజూరు కోసం ఎవరైనా ఒక్క రూపాయి డిమాండ్ చేసినా సహించేది లేదని హెచ్చరిం చారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హులైన ప్రజలకు చేరాలన్నదే తమ ప్రభుత్వ ఉ ద్దేశమని తెలిపారు. ఎవరైనా డబ్బులు అడిగితే తన క్యాంపు కార్యాలయానికి లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశా రు.ప్రజలు ఎన్నికల సమయం లో డబ్బు, ప్రలోభాలకు లొంగ కుండా తమ జీవితాల్లో నిజ మైన మార్పు తీసుకొచ్చే నాయ కులను గుర్తించి ఆదరించాలని కోరారు.తాత్కాలిక ప్రయోజ నాల కోసం తమ ఓటు హక్కును వినియోగించు కోవద్దని, తమతో పాటు తమ పిల్లల భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.ఇప్పటికే పెన్షన్లు మంజూరైన వారితో పాటు ఇంకా అర్హత ఉండి పెన్షన్లు రాని వారు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, క్యాంపు కార్యాలయం,కలెక్టర్ కార్యాల యం లేదా మున్సిపల్ అధికా రుల దృష్టికి తమ సమస్యలను తీసుకువస్తే పరిశీలించి పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు. రెండు మూడు రోజులు ఆలస్యమైనా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

కేటీఆర్ సభను.. జయప్రదం చేద్దాం..

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమ కొండ జిల్లా కార్యాలయంలో బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ముఖ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ నెల 22న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హనుమకొండకు రానున్నట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సభకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. డివిజన్ల వారీగా ఉన్న ఇన్‌చార్జ్ లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్యులు స్థానికంగా సమావేశాలు నిర్వహించుకోవాలని తెలి పారు.ప్రజల్లో కాంగ్రెస్ పై వస్తున్న వ్యతిరేకతకు పార్టీలో చేరికలే సూచికలు అని అన్నా రు.కార్యకర్తలను కాపాడు కుంటానని, ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని, ప్రజల్లో బీఆర్ఎస్ విశ్వాసం పెరుగు తోందని తెలిపారు.ఈ సమావే శంలో, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ఉడుతల సారంగపాణి, పార్టీ సీనియర్ నేతలు నార్ల గిరి రమేష్, జనార్దన్ గౌడ్, కొండ శ్రీనివాస్, విజయ్ పాల్ రెడ్డి, మరియు పశ్చిమ నియోజకవర్గ పరిధి లోని మాజీ చైర్మన్లు మాజీ డివిజన్ అధ్యక్షులు, మహి ళలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచే చదరంగం..

జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చదరంగం ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని జీనియస్ చెస్ అకాడమీలో అండర్-14, అండర్-17 బాలబాలికల జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ చదరంగ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదరంగం ఆట ద్వారా విద్యార్థుల్లో మేధో వికాసంతో పాటు సహనం, క్రమశిక్షణ, ఏకాగ్రత అలవడతాయని పేర్కొన్నారు. ప్రతి ఎత్తును ముందుగానే అంచనా వేస్తూ ఆడే ఈ క్రీడ విద్యార్థుల్లో ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పేట రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు తులా శోభారాణి , డా.సురేందర్, పేట వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్, జీనియస్ అకాడమీ డైరెక్టర్ అనూప్,ఎలిగేడు,ఓదెల మండల చెస్ అధ్యక్షులు సతీష్ బాబు, నాగరాజు, పీడీలు జావిద్, మహేందర్, ఖాజాబీ,దుర్గాప్రసాద్, వెంకటేష్,ఆసియా బేగం, మంజు, భాగ్యలక్ష్మి , సత్యం, తిరుపతి,నరేష్, గోపి, రాంప్రసాద్, సురేష్, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు రగ్గులు పంపిణీ చేసిన అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో ఉన్న దివ్యాంగులకు సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్తలు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు 15 మంది దివ్యాంగులైన చిన్నారులకు చలికాలం చలి నుండి తట్టుకునే విధంగా ఉండటం కోసం రగ్గులు..(చెద్దర్లు) బుధవారం పంపిణీ చేయడం జరిగింది, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ దివ్యాంగులకు రగులు అందజేయాలని చెప్పడంతో దానికి స్పందించిన భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు ముందుకు వచ్చి పెద్ద మనసు తో సెంటర్లో ఉన్న 15 మంది దివ్యాంగులకు చెద్దర్లు పంపిణీ చేయడం జరిగినది, ఈ సందర్భంగా ఆ దంపతులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని మేము చెదర్లు పంచుతూ ఉంటే వాళ్ల ముఖంలో చిరునవ్వు చూశామని ఆ నవ్వు మాకు చాలని వాళ్లు అన్నారు, ఈ కార్యక్రమంలో యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, ఏబీఎన్ కనకయ్య, సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు..

3లో

బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?

విలాసాల కోసం స్కూల్‌ను కూలగొట్టారూ..

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

తాను వచ్చినప్పుడల్లా విలాసాలు అనుభవించడానికి గెస్ట్ హౌజ్ కట్టుకోవడానికి ప్రభుత్వ పాఠశాలను కూలగొట్టించిన ఘన చరిత్ర మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌దేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గారు విమర్శించారు. మంథని మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల స్థితిగతులపై అక్కడి హెచ్ఎం తో మాట్లాడి మరియు ఎంఈఓలతో ఫోన్‌లోమాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత బీసీల ఎస్సీ ఎస్టీల పరిస్థితి ఎలా ఉందో కూచిరాజ్ పల్లి ప్రాథమిక పాఠశాల చూస్తే అర్థం అవుతుందన్నారు. ఒక కుటుంబానికి 40ఏండ్ల అవకాశం ఇస్తే సాధించిన ఘనకీర్తి ఏంటంటే ఇంకా ఊరు బయటనే మా జీవితాలు... అరుగు మీదనే మా చదువులు... రోడ్డు మీదనే మా బతుకులు అన్న చందంగా దుద్దిళ్ల కుటుంబం తీర్పు ఇస్తోందని ఎద్దేవా చేశారు. మంచిగా ఉన్న స్కూల్‌ను కూలగొట్టించి గెస్ట్ హౌజ్ నిర్మాణం చేపట్టాలని చూస్తున్నారని, అయితే ప్రస్తుతం కూలగొట్టిన స్కూల్‌కు ఎక్కడ స్థలం కేటాయించారో, ఎప్పుడు స్కూల్ నిర్మాస్తారో, ఎన్ని నిధులు మంజూరయ్యాయో ఎవరికి తెలియదని ఆయన అన్నారు. పాఠశాలలు ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక ప్రణాళిక లేదని, అధికారులు సైతం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం దౌర్భాగ్యమన్నారు.

ఇక్కడి పాఠశాలలో చదువుకునే వాళ్లలో ఎక్కువగా ఎస్సీలు, బీసీలే ఉన్నారని, ఎమ్మెల్యే కుటుంబానికి చెందిన అక్కా చెల్లెల్ల పిల్లలు చదువుకుంటే అర్థం అయ్యేదని అన్నారు. 80ఏండ్ల స్వాతంత్ర్యాన్ని గొప్పగా జరుపుకుంటున్న ఈ దేశంలో రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతున్న రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే సాబ్ వచ్చినప్పుడల్లా ఎంజాయ్ చేయడానికి నాలుగు దిక్కుల ఇండ్లు ఉండాలని, ఒకటి ధన్వాడ, మరొకటి మంథనిలో పోంగ రాంగా పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్‌లలో ఉండాలన్నారు. సారుకు మూత్రం పోయడానికి అన్ని వసతులు ఉండాలే కానీ మన పిల్లలు చదువుకోవడానికి వసతులు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు. తండ్రి ఆశయాల కోసం రాజకీయాల్లోకి వచ్చామని పదేపదే చెప్పే దుద్దిళ్ల శ్రీధర్ కూచిరాజ్‌పల్లి పాఠశాల విషయంలో ఏ జవాబు చెప్తాడని ప్రశ్నించారు.

ప్రతి పేద పిల్లల జీవితాలు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లోనే ప్రారంభం అవుతాయని, ఈనాడు మంథనికి బీ ఫార్మసీ కాలేజీ తీసుకువస్తామని మంథని ఎమ్మెల్యే చెప్తున్నాడని కానీ బేస్మెంట్ లాంటి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో కనీస వసతులు లేవనే విషయాన్ని ఎమ్మెల్యే గుర్తించాలన్నారు. మంథనికి జేఎన్‌టీయూ కళాశాలను తీసుకువచ్చి ఏనాడు చూడని డ్రగ్స్‌ను ఈ ప్రాంతానికి పరిచయం చేశాడని, ఇక బీఫార్మసీ కాలేజీ వస్తే ఎన్ని ఇబ్బందులు ఎదురువుతాయని ప్రశ్నించారు. బీఫార్మసీ వస్తే రాష్ట్రంలోని మెరిట్ విద్యార్థులకే అవకాశం వస్తుందని మంథనిలోని పేద విద్యార్థులకు ఏం మేలు జరుగుతుందన్నారు. మా పిల్లలకు బేస్మెంట్ లాంటి అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు, సౌకర్యాలు కల్పించకుండా నీకు విలాసవంతమైన జీవితాన్ని గడుపుకోవడానికి వాహనం ఆపి మూత్రం పోవడానికి గెస్ట్ హౌజ్ కట్టుకోవడానికి పిల్లల స్కూల్ కూలగొట్టించాడని విమర్శించారు. ఎన్నడూ మనం చదువుకోవాలని, మన బాగుపడాలని దుద్దిళ్ల కుటుంబం ఆలోచన చేయలేదని మనల్ని అనాగరికత సమాజానికి తీసుకెళ్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మంథనిలోని షోకాల్డ్ మేధావులు ఆలోచన చేయాలని, మనం నిలదీయక పోవడం, ప్రశ్నించకపోవడంతోనే ఇలాంటి అరాకచకాలకు పాల్పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు....

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుంది..

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటూ, కుటుంబ సభ్యుల్లా కడుపున పెట్టుకొని చూసుకుంటుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటీ, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.మంథని అధ్వర్యంలో మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాం నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌లు ప్రారంబించగా, విలోచవరం కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండలంలోని మైదుపల్లి, గుమ్మూర్, తోట గోపయ్య పల్లి, లక్కెపూర్, మహా భూబ్ పల్లి, నగరం పల్లి, పుట్టపాక, పోతారం, మల్లేపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు పంతంగి లక్ష్మన్, చెరుకుతోట సురేష్, దొబ్బల రమేష్, ఇసంపల్లి లక్ష్మి- శ్రీనివాస్, న్యాతరి లత-శ్రీనివాస్, కన్నూరి రాజబాబు, ఎడ్ల ఆదిత్య, లక్కాకుల సత్యనారాయణ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడి మోసపోవద్దని, వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధాన్యం ధరలను తగ్గించే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా నిలిచి ఆదుకోవడానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎక్కడ ఉన్నా ప్రతిరోజూ సుమారు 18 గంటల పాటు పనిచేస్తూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలనే విషయంపై నిరంతరం ఆలోచిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవినీతికి తావివ్వకుండా కొనుగోళ్ళు చేపడుతామని అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రామాల్లో కొనుగోలు వ్యవస్త కొనసాగుతుశీదని అన్నారు. ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయంటే మంత్రి శ్రీధర్ బాబు వల్లేనని. శ్రీధర్ బాబు అనేక ప్రాంతాల్లో ఐటీ పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు సిరిమిర్తి ఓదెలు, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి- మొండయ్య, దేవల్ల విజయ్ కుమార్, కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, ఏఈఓ జి.హారిక, మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్, పెంటరి రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి-సురేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్, నాయకులు జాగిరి సదానందం, తొగరి ఓదెలు, వేల్పుల రాజు, ఎడ్ల శ్రావణ్, సవాయి గణేష్, శీలం ప్రభాకర్, మేదరవేన పర్వతాల్ యాదవ్, కేతం లక్ష్మి- రమేష్, అప్పని రాజు, పెట్టేం రామస్వామి, పొనగంటి రమేష్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, హమాలి సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి..

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మంత్రి దశరథ జీ, కొండేటి శ్రీధర్ పిలుపు



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఇల్లందలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఈరోజు మండల అధ్యక్షులు అడుప రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర సహ సంఘటన మంత్రి దశరథ జీ, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ గార్లు విచ్చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కార్యవర్గ సమావేశం ప్రధాన ఎజెండాను, భవిష్యత్ కార్యాచరణ మరియు పార్టీని క్షేత్రస్థాయిలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతి గ్రామంలో, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కమిటీలను మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం అందిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని కోరారు. ముఖ్యంగా అన్నదాతలకు మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా, ఎరువులపై భారీ సబ్సిడీ వంటి పథకాల ద్వారా రైతులకు అందిస్తున్న ఆర్థిక భరోసాను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.

వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు గారు పూర్తిగా విఫలమయ్యారని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో ఆశలు చూపి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే, గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల లేమి, రైతుల ఇబ్బందులను పరిష్కరించడంలో ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ అరగోస పెడుతోందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, ఇతర సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అన్నారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ శ్రేణులు ముందుండి నిరంతరం పోరాడాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, మిట్టపల్లి కపిల్ కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు రామండ్ల బాబూరావు, ఉసిల్ల దయాకర్, నాంపల్లి యాకయ్య, మైసా రాము, మాజీ సర్పంచ్ సాయిలు మరియు మండల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంథని కూరగాయల మార్కెట్ నూతన నిర్మాణ పనులు.. పక్క పొంటి పెద్ద లోయ.. అందులో పడితే మనం గయా అంటున్న జనాలు



టిసత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని నూతన మార్కెట్ నిర్మాణం పనుల భాగంగా ఓకే జెసిపి తో మెల్లమెల్లగా పనులు నడుస్తున్నప్పటికీ మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలు ఇంతవరకు తొలగించడం లేదు కాంట్రాక్టర్ సెక్యూరిటీ కోసం సీసీ కెమెరాలు అయితే పెట్టుకున్నాడు కానీ పక్క నుంచి వెళ్లే బైకు బాటసారిలకు ఎలాంటి సెక్యూరిటీ లేదు రోడ్డు పనులు నడుస్తుంటే కట్టే దారాలు మాత్రమే కట్టారు ఏమాత్రం ఇంత తేడా వచ్చిన పక్కన ఉన్న పెద్ద లోయలో పడితే ప్రాణాలే పోయే ప్రమాదం ఉంది కనుక కాంట్రాక్టు ఏమాత్రం పట్టించుకోవడం లేదు తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నాడు . కనక ప్రజల రక్షణ కోసం మంథని పాలకవర్గం మరియు సంబంధించిన అధికారులు త్వరగా చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు..

పిల్లలకు మంచి విద్యతో పాటు హక్కులు, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత : అడ్వకేట్ రాజలింగు..

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

సమాజంలో చిన్నారుల హక్కులను పరిరక్షించడం, వారి భద్రతకు భరోసా కల్పించడం పిల్లలకు సురక్షితమైన భవిష్యత్తును అందించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ప్రజా జాగృతి సమితి రాష్ట్ర అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. బుధవారం ప్రపంచ పిల్లల లైంగిక దోపిడీ, వేధింపులు, హింస నివారణ మరియు బాధితుల పునరుద్ధరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, హింస, దోపిడీ వంటి ఘటనలు సమాజానికి సిగ్గుచేటని పిల్లల పట్ల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు.

చిన్నారులకు మంచి విద్యతో పాటు తమ హక్కులపై అవగాహన కల్పించాలి. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి చిన్న వయస్సు నుంచే తెలియజేయాలని. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై



పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులు స్పందించాలి. బాధిత చిన్నారులకు న్యాయ సహాయం, మానసిక ధైర్యం, పునరావాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాలల రక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సమితి నాయకులు నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

శ్రీరాంపూర్ ఎంఈఓ స్వరూప

ఊషన్నపల్లి పాఠశాలలో ఎంఈఓకు ఘన సన్మానం

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

పాఠశాల పిల్లలు బాగా చదివి, ఉన్నత స్థానానికి చేరుకోవాలని శ్రీరాంపూర్ ఎంఈఓ కె. స్వరూప అన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆమె కోరారు. ఊషన్నపల్లి పాఠశాలను, పిల్లల్ని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అనంతరం ఎంఈఓ స్వరూప రెండో తరగతి తెలుగు పదాలు, వాక్యాలను పిల్లల చేత చదివించి, రాయించారు. పిల్లలు చక్కగా స్పందించడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈర్ల సమ్మయ్య తెలుగు పాఠం చెప్తుండగా బోధన విధానాలను పరిశీలించి, వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పాఠశాలను అభివృద్ధి చేసిన తీరును ఎంఈఓకు వివరించారు.

ఎంఈఓకు ఘన సన్మానం.. శ్రీరాంపూర్ ఎంఈఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టి, తొలిసారిగా ఊషన్నపల్లి పాఠశాలకు విచ్చేసిన



మండల విద్యాధికారిణి కె. స్వరూపను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎంఈఓ తమ పాఠశాలకు రావడం పట్ల పిల్లలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సంతోషపడ్డారు. ఉత్తమ పరిపాలకులుగా మండలాన్ని విద్యాపరంగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ వారు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత, సురేష్ కుమార్, మంద శ్రీవాణి, బండారి సరిత, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

హంగర్గ ఫారంలో వాలీబాల్ టోర్నమెంట్ విన్నర్ గా జలీల్ టీం



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం హంగర్గ ఫారం గ్రామంలో మంగళవారం రాత్రి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా హంగర్గ ఫారం గ్రామ సర్పంచ్ షేక్ ఫెరోజ్ ఖాన్ మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, గ్రామాల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు యువత ఆటల ద్వారా శరీరం ఆరోగ్యంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ 4 మండలాల యువకులు పాల్గొని టోర్నమెంట్ ఆడారు అందులో ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 రూపాయలు రన్నర్ కు విన్నర్ కు కప్ కూడా అందజేశారు. ఈ టోర్నమెంట్ కు నిశా కంప్యూటర్స్ నిశా డెకరేషన్ వారు స్పాన్సర్ గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమానికి . పోతంగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ చాంద్ పాషా, సర్పంచ్ షేక్ ఫిరోజ్, కారేగాం సర్పంచ్ నరహరి సునీల్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిర్వాహకులుగా ఉప సర్పంచ్ గౌస్ పాషా ఎస్.కె. ఖాలిద్, ఇస్మాయిల్ పటేల్, ఇఫ్తెకార్, జలీల్, జమీర్ లు వ్యవహరిస్తున్నారు. ఈ టోర్నమెంట్ రెండు టీములు హోరాహోరీగా ఆడారు అందులో లో విన్నర్ గా గెలుపు 1 జలీల్ టీం, రనర్ గా 2 చాహత్ టీం పాల్గొని గెలుపుని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా యువత పెద్ద ఎత్తున టోర్నమెంట్ లో పాల్గొని ఎటువంటి గొడవలు లేకుండా మంచిగా ఆడినందుకు ప్రతి టీంకు మా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాం

సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి

బుర్ర రవి ప్రత్యక్ష సాక్షి పెగడపల్లి మండలం

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందించే లబ్ధిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారీ తిరుపతి అన్నారు.మండలంలోని బతికేపల్లి శాలపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా తిరుపతి మాట్లాడుతూ పేదలు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స కోసం అయిన ఖర్చులో ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా కొంత మేర మంజూరు చేస్తుందని పేదల వైద్యానికి ఇది ఎంతగానో మేలు చేస్తుందని అర్హులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కులు పంపిణీ చేసిన వారిలో ఆయా గ్రామాల సర్పంచులు ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్, కాపరవేణి చామంతి నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయ్ భాస్కర్,బాలుసాని శ్రీనివాస్ గౌడ్, మన్నె గంగ రాజం, అడపా తిరుపతి, ఉప సర్పంచ్ నారాయణ,పంచాయతీ కార్యదర్శులు నిఖిల్





రెడ్డి, శ్రీ వాణి, వార్డు సభ్యులు వెంకట రమణ, నాయకులు కృష్ణ హరి, సంధి మల్లారెడ్డి, లచ్చ గౌడ్ తదితరులు ఉన్నారు.

నలుపును పోగొట్టాలంటే..



అందాన్ని కాపాడుకోవడానికి.. ముఖంపైనే ఎక్కువ శ్రద్ధ పెడుతుంటారు. ఇతర శరీర భాగాలపై నిర్లక్ష్యం చూపుతుంటారు. ముఖ్యంగా, చర్మం మందంగా ఉండే మోచేతులు, మోకాళ్లను మరీ అశ్రద్ధ చేస్తుంటారు. దాంతో ఆయా భాగాలు నల్లగా మారిపోయి.. అందవిహీనంగా కనిపిస్తుంటారు. కాస్త శ్రద్ధ పెడితే.. మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం నల్లదనాన్ని పోగొట్టుకోవచ్చని బ్యుటీషియన్లు చెబుతున్నారు. నిమ్మకాయ సహజసిద్ధమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సి.. చర్మంలోని మృత కణాలను సమర్థంగా తొలగిస్తుంది. చర్మం రంగునూ మెరుగుపరుస్తుంది. నిమ్మకాయ ముక్కలతో మోచేతులు, మోకాళ్లపై రుద్దితే.. మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మం రంగును మెరిపించడంలో పెరుగు ముందుంటుంది. ఇందులో లభించే లాక్టిక్ యాసిడ్.. చర్మాన్ని తేమగా ఉంచుతుంది. మోచేతులు, మోకాళ్లపై పెరుగును అప్లయి చేయాలి. 15-20 నిమిషాలపాటు అలాగే వదిలేసి.. గోరు వెచ్చని నీటితో కడిగేయాలి.కొబ్బరి నూనెలో విటమిన్-ఇ పుష్కలంగా లభిస్తుంది. చర్మాన్ని తేమగా ఉంచడంలో, నలుపును వదిలించడంలో ఇది ముందుంటుంది. వారానికి రెండుమూడు సార్లయినా.. మోచేతులు, మోకాళ్లపై కొబ్బరి నూనెతో సున్నితంగా మర్దనా చేసుకోవాలి. రెగ్యులర్‌గా చేస్తే.. ఆయా భాగాల్లోని నలుపు తొలగిపోతుంది.బంగాళాదుంప ముక్కతో మోచేతులు, మోకాళ్లపై 5 నిమిషాల పాటు బాగా రుద్దుకోవాలి. ఆ తర్వాత నీటితో కడిగితే.. మంచి ఫలితం కనిపిస్తుంది.

గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..

సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

తేనె..: గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

హెర్బల్ టీలు..: గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి.ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలుఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగాపనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడాగొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

పుదీనా ఆకులు..: పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

దానిమ్మ పండ్లను తిన్న తరువాత తొక్కను పడేయకండి..

వాటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!




దానిమ్మ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా ఎరుపు రంగులో దర్శనమిస్తుంటాయి. ఈ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. దానిమ్మ పండ్లను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. కొందరు జ్యూస్ తాగేందుకు ఇష్టం చూపిస్తారు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మనకు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసే శక్తి దానిమ్మ పండ్లకు ఉంటుంది. అయితే దానిమ్మ పండ్ల మాత్రమే కాదు, దాని తొక్క కూడా మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా తొక్కను ఎండబెట్టి పొడి చేసి దాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఇలా దానిమ్మ తొక్కను వాడితే ఎన్నో లాభాలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కలతో పలు చిట్కాలను పాటించడం వల్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు.

వాపులు, నొప్పులకు..: దానిమ్మ తొక్కలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ గింజల కన్నా అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు దాని తొక్కలోనే ఉంటాయి. ముఖ్యంగా ఈ తొక్కలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా శరీరంలో అంతర్గత వాపులు తగ్గిపోతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నాడీ సంబంధ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.దానిమ్మ పండు తొక్కలోబయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వాపులను తగ్గిస్తాయి. ముఖ్యంగా ఆర్థ్రరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. శరీరంలోని నొప్పులు తగ్గిపోతాయి.కండరాల నొప్పులనుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: దానిమ్మ పండు తొక్కలో యాస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఈ తొక్కలో టానిన్స్ కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి పేగులు, జీర్ణాశయం గోడల మ్యూకస్ పొరను రక్షిస్తాయి. దీంతో విరేచనాల నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్ట, పేగుల్లో ఉండే సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. దానిమ్మ పండు తొక్కలో ఉండే పాలిఫినాల్స్ మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

షుగర్ సమస్యకు..: షుగర్ వ్యాధి ఉన్నవారు దానిమ్మ పండు తొక్కలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను రోజుకు 2 సార్లు ఒక కప్పు మోతాదులో తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలోకి వస్తాయి. ఈ తొక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ ను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నీళ్లను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ తగ్గుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. దానిమ్మ పండు తొక్కలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల దీన్ని తీసుకుంటే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, జ్వరం, దగ్గు, జలుబు వంటి బారిన పడిన వారు దానిమ్మ పండు తొక్క నీళ్లను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఇలా దానిమ్మ పండు తొక్క వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?



ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం-మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు. మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు.

ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు.

అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.

రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను ఎందుకంటే..?

నీటిలో నానబెట్టి తినాలి..



కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకా లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.

రక్తహీనత సమస్యకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది.

ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుం ది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

ఎముకల ఆరోగ్యానికి..: నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు. మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఉండే రెస్వెరెట్రాల్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

రోగ నిరోధక వ్యవస్థకు..: నలుపు రంగు కిస్మిస్‌లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఈ కిస్మిస్‌లలో ఉండే పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ ఆక్సీకరణ ఒత్తిడిని, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో తీవ్రమైన, ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ఈ కిస్మిస్‌లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి శరీర రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు తగ్గుతాయి. ఇలా నలుపు రంగు కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక వీటిని రోజూ నీటిలో నానబెట్టి తింటే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

వాదన కామోద్దు వివాదం



ఆలుమగల మధ్య అలకలు అందమే! వాదోపవాదాలూ.. గిల్లికజ్జాలూ సర్వ సాధారణమే! ఇలా.. గొడవలకు దారితీయని అభిప్రాయభేధాలు మంచివేనట. అవి.. భార్యభర్తల నడుమ బంధాన్ని మరింత బలపరుస్తాయట. అయితే.. ఆ మనస్పర్థలను టీ కప్పులో తుఫానులా తేలిపోనివ్వాలి. నివురు గప్పిన నిప్పులా దాచేస్తే.. అసలుకే మోసం వస్తుంది. ఎంత అన్యోన్యంగా జీవిస్తున్నా.. దంపతులన్నాక ఏదో ఒక విషయంలో మాట పట్టింపులు వస్తుంటాయి. వాదోపవాదాలు, చిన్నచిన్న గొడవలు పడుతుంటారు. అయితే, కొందరు ఇలాంటి గొడవలను మొగ్గలోనే తుంచేసి అనుబంధాలను బలపర్చుకుంటారు. కొందరు మాత్రం.. పెద్దవిగా చేసి బంధాన్ని తెంచేసుకుంటారు. 'ది హెల్దీ మ్యారేజ్' డేటా ప్రకారం.. సగటున ప్రతి జంటా నెలకు రెండుమూడు సార్లు గొడవలు పడుతుంటాయట. వీటిలో చాలావరకు.. ముదరకుండా చూసుకుంటూ, అన్యోన్యంగా ఉంటున్నారు. అందుకే, భార్యభర్తల నడుమ తలెత్తే వివాదాలు పరిమితిలోనే ఉండాలని మానసిక నిపుణులు చెబుతున్నారు. అప్పుడే.. అపార్థాలన్నీ తొలగిపోతాయని అంటున్నారు.

వాదనకూ, గొడవకూ మధ్య తేడాలను గుర్తించాలి. వాదనలో.. ఏదో ఒక నిర్దిష్ట సమస్యపైనే దృష్టిని కేంద్రీకరిస్తారు. దానిపైనే వాడీవేడీగా చర్చించుకుంటారు. ఒకరు చెప్పేది మరొకరు వింటారు. రాజీపడటం, క్షమాపణలు, వాదనలకు పరిష్కార ప్రయత్నాలూ కనిపిస్తాయి. అదే.. గొడవ పడేవారిలో ఒకరిపై ఒకరికి ప్రతికూల భావనలు ఏర్పడతాయి. అది ఇద్దరి మధ్యా దూరం పెంచుతుంది. మనసు విరిగిపోయేలా చేస్తుంది. చిన్నచిన్న అభిప్రాయభేదాల వల్ల భాగస్వామి ఇష్టాయిష్టాలు తెలుస్తాయి. అందుకు తగ్గట్టుగా నడుచుకునేందుకు అవకాశం దొరుకుతుంది. అంతేకాకుండా.. వాదనలతోనే ముగిస్తే, రాబోయే రోజుల్లో పెద్ద గొడవలు జరగకుండా ఉంటాయి. ఆరోగ్యకరమైన వాదనలు బంధాన్ని, సాన్నిహిత్యాన్ని మరింతగా పెంచుతాయి.

చిన్న మాటే.. పెద్దపెద్ద గొడవలకు నాంది పలుకుతుంది. కాబట్టి, భాగస్వామితో వాదించేటప్పుడు భాషను అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే.. వాదన వివాదానికి దారితీస్తుంది. పరిస్థితి సంక్లిష్టంగా మారుతుందని గుర్తించుకోండి.

కొందరు పాత విషయాలను మనసులోనే పెట్టుకుంటారు. సందర్భం దొరికితే చాలు పాత సంగతులు తోడుతారు. వాటినే తమ అస్త్రాలుగా మలుచుకొని.. భాగస్వామిపై ఎదురుదాడికి దిగుతారు. దాంతో గొడవలు తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి, మీ తాజా వాదన దేనిగురించో.. దానిపైనే నిలబడండి. పాత విషయాలను ఎట్టి పరిస్థితిలోనూ చిన్నచిన్న వివాదాల్లోకి లాగకండి.



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతన ఆడిటోరియం, రీడింగ్ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు..

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం, రీడింగ్ హాల్‌లను బుధవారం వరంగల్ పశ్చిమ శాసనస భ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు.జిల్లా గ్రంథాలయ సంస్థకు చెందిన రూ.97 లక్షల నిధుల తో టీజీ ఈ డబ్ల్యు ఐ డి సి ద్వారా ఈ భవన నిర్మాణ పనులు చేపట్టారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 మంది కూర్చునే సామర్థ్యంతో ఆధునిక ఆడిటోరియంను, మొదటి అంతస్తులో 200 మంది పాఠకులకు సరిపడా అధునాతన సౌకర్యాలతో కూడిన రీడింగ్ హాల్‌ను నిర్మించి అందుబాటులోకి తీసుకువ చ్చారు.ఈ నూతన సౌకర్యాలు విద్యార్థులు, నిరుద్యోగులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పాఠకులకు ఎంతో ఉ పయోగకరంగా నిలవను న్నాయి. గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పాఠకులకు మెరుగైన వసతులు కల్పించడంలో ఈ నిర్మాణాలు కీలకంగా నిలుస్తాయి.ఈ కార్య క్రమంలో టీజీ ఈడబ్ల్యూఐడిసి, ఈ ఈ. పి. అరుణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి ఏ. సరిత, డిప్యూటీ లైబ్రేరియన్ కరుణ కుమారి, సీనియర్ అసిస్టెంట్ నిఖిల్, గ్రేడ్-2 లైబ్రేరియన్ మల్లికార్జున రావు, గ్రేడ్-3 లైబ్రేరియన్ పురుషోత్తం రాజు,జూనియర్ అసిస్టెంట్ సాయి కృష్ణ,గ్రంథాలయ సంస్థ సిబ్బంది, పాఠకులు తదిత రులు పాల్గొన్నారు.

పిల్లల పుట్టినరోజులు.. సేవా కార్యక్రమాలతో ఆదర్శం..

కుమార్తె సహన్వి జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో రగ్గులు, భోజనం పంపిణీ

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

పిల్లల పుట్టినరోజులను ఆడంబరాలకు దూరంగా, సేవా కార్యక్రమాలతో జరుపుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు విజయ కుమార స్వామి. తన కుమార్తె తాటి సహన్వి పుట్టినరోజు సందర్భంగా బుధవారం గోదావరిఖని లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశ్రమంలోని వారికి రగ్గులు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. గత రెండు నెలల క్రితం తన కుమారుడు తాటి సాయి వర్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఐదు నిరుపేద కుటుంబాలకు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ కుమార స్వామి, ఇటీవల సామాజిక అంశాలపై రీల్స్ రూపొందిస్తూ యువతలో చైతన్యం కలిగిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా మంచి సందేశాలు అందించడమే కాకుండా, ఆచరణలోనూ సామాజిక బాధ్యతను చూపుతూ సేవా కార్యక్రమాలు



చేపడుతున్నారు. పిల్లల పుట్టినరోజులను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజంలో మానవత్వం, సహాయం చేసే గుణం పెంపొందించేందుకు చేస్తున్న ఈ ప్రయత్నం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

అందరికీ అందుబాటులో ఆయుర్వేదం డాక్టర్ హిరణ్మయి

ఆయుర్వేదం ప్రాచీన వైద్య విధానం అంతుచిక్కని రోగాలను నయం చేస్తుంది..





ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో ఆయుర్వేదం ఉపోద్ఘాతం-ప్రాచీన భరతావనిలో ఆయుర్వేదం ఎంతో ప్రాముఖ్యత చెందినది. ఎందరో మహానుభావులు, ఋషుల శ్రమతో ఎన్నో వనమూలికల కలయికతో తయారుచేసినదే ఆయుర్వేదం వైద్యం. రెండు సంస్కృత పదాల కలయికతో ఏర్పడినది ఆయుర్వేదం. ఆయు: అనగా జీవితం వేదం అనగా జ్ఞానం ఈ రెండు పదాలే కలయికయే ఆయుర్వేదం... వరంగల్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను విలేకరి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో పనిచేస్తున్నటువంటి వైద్యురాలు కల్వకుంట హిరణ్మయి కలవడం జరిగినది.. ఆమెతో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానం గురించి ఆయుర్వేదంలో ఎలాంటి రోగాలకు నయం అవుతుందని వివరణ కోరడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హిరణ్మయి మాట్లాడుతూ నేను శాలాక్య తంత్ర (ఈ ఎన్ టి) , కంటి విభాగాల్లో, అనంతలక్ష్మి ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధకురాలుగా గత నాలుగు సంవత్సరాలుగా పనిచేయుచున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యం గురించి డాక్టర్ హిరణ్మయి మాట్లాడుతూ ముఖ్యంగా నేను పనిచేస్తున్న విభాగాల్లో ఊర్ధ్వ జత్రుకత రోగాలు (తలకి సంబంధించినవి) జ్ఞానేంద్రియాలు తల తిరుగుట వాటికి వైద్యం చేస్తాను. ఆయుర్వేద జీవన విధానంలో పిల్లల నుంచి పెద్దల వరకు వైద్య విధానపరమైన సేవలు కచ్చితంగా అందించబడతాయి. రోగ నిర్ధారణ తొందరగా జరిగితే రోగాలు ఆయుర్వేదంలో వైద్యం అందించడం వలన తొందరగా నయమవుతాయని తెలియజేశారు.. మా వైద్య శాలలో నిష్ణాతులైన వైద్యులు కలరు. రోగులకు సేవలు అందించుడలో ముందున్నారని గర్వంగా తెలియజేస్తున్నాను... ప్రజలలో ఆయుర్వేద వైద్యం ద్వారా రోగం తొందరగా నయం కాదని నానుడి క్రమంగా తొలగిపోయినది. ఇప్పుడు ప్రజలు ఆయుర్వేదం పట్ల నమ్మకం కలిగి ఆయుర్వేద వైద్య సేవలు పొందుతూ రోగాల నుండి లబ్ధి పొందుతున్నారు.. మా ఆయుర్వేద వైద్యంలో సైడ్ లాభాలు ఉంటాయి, కానీ సైడ్ రోగాలు రావని తెలియజేశారు. కంటికి చెవికి సంబంధించిన వాటిలో వర్టిగో, డయాబెటిస్, రెటినోపతి, గ్లూకోమా, రెటీ నైటీస్, పిగ్మెంట్ తోజా, జుట్టు రాలుట,(పేను కొరుకుట), వినికిడి తగ్గడం, కర్ణభేరికి సంబంధించిన వ్యాధులు మైగ్రేషన్, టి నిటస్ (కర్ణనాదం) మొదలగు దీర్ఘకాలిక తాత్కాలిక రోగాలకు మా శాలాక్య తంత్ర విభాగంలో వైద్య సేవలు అందించి పూర్తిగా నయం చేయబడును. ఇటీవల తల వెంట్రుకలు (పేను కొరుకుటవలన) ఊడిపోయిన వ్యక్తికి మా విభాగంలో వెంట్రుకలు వచ్చే విధంగా వైద్యం చేయడం జరిగినది. వెంట్రుకలు వచ్చినవి.

ఇదే కాకుండా మా వైద్యశాలలో చిన్న పిల్లలకు నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు, ఆడినాయిడు డైటీస్, ట్రాన్స్ లైట్స్ (గవద బిల్లలు), పంచకర్మ, శల్యా, కాయ చికిత్స, ప్రసూతి విభాగం మొదలగు విభాగాల్లో ఆయా రోగాలకు వైద్యం అందించబడుతుంది. సమయపాలన. మా వైద్యశాలలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బయట రోగులకు వైద్యం అందించబడును. అవసరమైనచో ఇన్ పేషెంట్ గా ఆస్పత్రిలో చేర్చుకోవడం జరుగుతుంది.. రోగులకు అవసరమైన మందులను మా ఆస్పత్రి ద్వారా ప్రభుత్వం ఉచితముగా ఇవ్వడం జరుగుతుంది. మా ఆసుపత్రికి అనుబంధంగా ఉన్నటువంటి అనంతలక్ష్మి ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు బోధన తరగతులు నిర్వహించబడును.

సూచన. ప్రపంచంలోని ప్రతి మానవుడు మా వైద్య విధానంలో ఉన్నటువంటి త్రయో ఉపస్తంభ విధానాన్ని పాటించాలి. త్రయో ఉ పస్తంభ అంటే ఆహారం, నిద్ర, బ్రహ్మచర్య వీటిని ప్రతిరోజు క్రమ పద్ధతిలో పాటిస్తే మానవులకు ఎలాంటి రోగాలు దరిచేరవని తెలియజేశారు.

నవంబర్ 22న కేటీఆర్ సభను విజయవంతం చేయాలి..

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి...

కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు పూర్వవైభవం..

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్.. మాజీ దాస్యం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున మీడియాతో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ నెల 22న సాయంత్రం 5 గంటలకు వరంగల్‌లో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు.ఈ సభ కేవలం.. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కార్యక్రమం మాత్రమే కాదని, నగరంలోని మేధావులు, విద్యావంతులు, వివిధ రాజకీయ పార్టీల నాయ కులు,యువత, ప్రజలు భాగ స్వాములయ్యే ప్రజా చైతన్య సభగా నిలవబోతోందని అన్నారు. ప్రజలు విసిగి వేసారి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను జీర్ణించుకోలేక స్వచ్ఛందంగా మేధావులు ఇతర పార్టీ నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరబోతు న్నారంటూ ఆయన తెలిపారు.. ఇప్పటికే నగరంలో సభపై విస్తృతంగా చర్చ జరుగు తోందని, అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేం దుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.తెలంగాణలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందని తెలిపారు.కేసీఆర్‌తోనే తెలంగాణకు పూర్వవైభవం అని అన్నారు. అనంతరం

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రానికి పూర్వవైభవం వస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో చాలా వరకు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. అనంతరం

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిం దని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ అభయహస్తం కాదు భస్మాసురా హస్తం అని అన్నారు. అనంతరం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంపై విశ్వాసంతో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నా రని తెలిపారు. గ్రేటర్ హైదరా బాద్‌తో పాటు రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శిం చారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేలా కార్యా చరణ రూపొందిస్తున్నామని చెప్పారు.ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు.

ఈనెల 22న తెలంగాణ ఉద్యమకారుల ఛలో మేడారం

టి సత్యనారాయణ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ ఉద్యమకారుల ఛలో మేడారం కార్యక్రమం ఈ నెల 22వ తేదీ ఆదివారం నాడు పెద్దపెల్లి జిల్లా మంథని నుండి జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్ శర్మ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. మంథని నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జంపన్న వాగు నుండి సమ్మక్క సారలక్క గద్దెల వరకు ర్యాలీగా వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరుగుతుందని, తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టియుఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, లక్ష్మీనారాయణ, కమిటీలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా. బాసు శ్రీనివాస్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి



జిల్లా ఉపాధ్యక్షులు శర్మ దేవేందర్, మంథని నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ మంథని సమన్వయకర్త, మంథని మండల ప్రధాన కార్యదర్శి వాడి చంపయ్య, సీనియర్ ఉద్యమకారులు కుడుముల లక్ష్మీనారాయణ, మంథని సంపత్ లు తెలిపారు.

ప్లేట్లెట్స్ దానం చేసిన యువ పారిశ్రామికవేత్త ప్రణయ్ కుమార్..



డి సుధాకర్ ప్రత్యక్షహాసాక్షిహామెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి బుధవారం మెట్‌పల్లి పట్టణంలోని తిరుమల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పద్మ అను మహిళకు అత్యవసరంగా ఒ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం అనిహాహాటీం ఎస్ఎం ఎఫ్ నిర్వాహకులు అఖిల్ వెలగందుల ని రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణానికి చెందిన అల్లాడి ప్రణయ్ కుమార్‌హాహాఇండస్ట్రీస్‌హాహాని సంప్రదించగా ప్రణయ్‌హాహావెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రజలకు విద్యార్థులకు వృద్ధులకు వ్యవసాయారంగానికి అవసరమాయ్యే పరికరాలను రూపొందిస్తూ రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు గెలుచుకొని మెట్‌పల్లి పట్టణానికి కీర్తి పటిష్టలు తీసుకువచ్చిన ప్రభాత్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు అల్లాడి ప్రభాకర్‌హాహాప్రయోగాల ప్రభాకర్ గారి కుమారుడు యువ పారిశ్రామికవేత్త అల్లాడి ప్రణయ్ కుమార్‌హాహాఅత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసి మానవత్వాని చాటుకున్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

అంబేద్కర్ యువజన సంఘం నాయకుల పిలుపు



సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని, అనాదిగా అణిచివేతకు అవమానాలకు గురవు తున్న అట్టడుగు వర్గాల కు అండగావున్న ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22 వ తేదీన పెద్దపల్లి లో రంగంపల్లి జిల్లా కోర్టు దగ్గర లో ఆర్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాల చారిత్రాత్మక స్వర్ణోత్సవ మహాసభకు మంథని డివిజన్ లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పెద్దపల్లి కి తరలి రావాలని బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం. మంథని ఇంచార్జ్ కాసిపేట పోషం కన్నారి బాపు జాతీయ కార్యదర్శి రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి బి రాజయ్య, జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మణ్ వేల్పుల రాజు బూడిద తిరుపతి మంథని రాకేష్ వడ్లూరు ఈశ్వర చారి కాసిపేట వెంకటస్వామి కాసిపేట సాగర్ గడ్డం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com